క్లుప్తంగా

సాదాసీదాగా మండల సమావేశం



సిరికొండ: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సంగీత అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. 13 మంది ఎంపీటీసీలకు గాను ఏడుగురు మాత్రమే హాజరయ్యారు. వారిలో ఒకరిద్దరు సంతకాలు చేసి వెళ్లిపోయారు. పలువురు అధికారులు వారి శాఖలకు చెందిన నివేదికలను చదివి వినిపించారు. వైస్ ఎంపీపీ తోట రాజన్న, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎంపీటీసీలు గంగారం, సతీష్, లింగం, పావని, గంగవ్వ, ఏవో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



ధర్పల్లి: సజ్జ పంటలో కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటను కాపాడుకోవాలని ఏడీఏ ప్రదీప్ కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని మైలారం, చల్లగరిగ గ్రామాల్లో బుధవారం కత్తెర పురుగు సోకిన సజ్జ పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. సజ్జ పంటలో కత్తెర పురుగు నివారణ కోసం ఎకరానికి 10–12 చొప్పున లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలన్నారు. ఇసుక, సున్నం 9:1 నిష్పత్తిలో కలుపుకొని మొగి సుడులలో వేసుకున్నట్లయితే పురుగు ఉధృతి కొంత వరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఏవో ప్రవీణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. మాజీ ఉపసర్పంచ్ జలందర్, సాయరెడ్డి, ఉమ్మాజీ నరేష్, వినోద్, అభిలాష్, పుప్పాల గంగాధర్, హన్మండ్లు, అశోక్, శేఖర్, ప్రతాప్, యాదగిరి పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాల వద్ద బుధవారం ఏబీవీపీ రాష్ట్రీయ కళామంచ్–సింగిడి కార్యక్రమం వాల్ పోస్టర్లను సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ.. రాష్ట్రీయ కళామంచ్ 'సింగిడి'–2024 పేరుతో నిర్వహించనున్న విద్యార్థి సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20, 21 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలన్నారు. నాగరాజు, అమృత్, పావని, హరికృష్ణ, సచిన్, హరినాథ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెయూ(డిచ్‌పల్లి): తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వద్ద ఏబీవీపీ సింగిడి పోస్టర్లను బుధవారం ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శివ ఆవిష్కరించారు. సంఘ నాయకులు సునీల్, నాగరాజు, అమృత్, పావని పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలను ఓడించాలి



నిజామాబాద్‌నాగారం: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీల ఓడించాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్ర కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఈట రవీంద్ర నాథ్ సూరి అధ్యక్షతన 'రాజ్యాంగానికి ప్రమాద ఘంటికలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సెమినార్‌కి రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. బీజేపీ పదేళ్ల అధికారంలో విద్య, వైద్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. అనంతరం టీఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గైని గంగారాంను చంద్రకుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు సన్మానించారు. ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు అబ్బాస్, జర్నలిస్ట్ పద్మజా షా, షేక్ హుస్సేన్, కే రామ్మోహరావు, నర్రా రామారావు, గైని గంగారం, పాస్టర్ ఆనంద్, శ్రీధర్, శంతన్, ఈవీఎల్ నారాయణ, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

నియామకం

ఖలీల్ వాడి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లను నియమిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కు మార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజా మాబాద్ అర్బన్‌కు ముప్ప గంగారెడ్డి, నిజామాబాద్ రూరల్‌కు సత్యనారాయణ నియమితులన్నారు.

హరితహారంపై నిర్లక్ష్యమేల?





కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుకు ఇరువైపులా ఎండిపోయిన మొక్కలు

- నాటిన మొక్కల్లో కానరాని పెరుగుదల
- నీరు లేక ఎండిపోతున్న వైనం
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ రూరల్: నగర శివారులోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు వెంబడి పచ్చదనం కోసం సుమారు సంవత్సరం క్రితం హరితహారం పథకం కింద అధికారులు మొక్కలు నాటించారు. కానీ వాటిని పట్టించుకునేవారు లేకపోవడంతో వాటిలో ఎదుగుదల లేకపోవడంతోపాటు, నీరు అందక ఎండిపోతున్నాయి. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం పథకం ప్రవేశపెట్టగా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పథకం లక్ష్యం నీరుగారుతోంది.

మాయమైన మొక్కలు..

బైపాస్ రోడ్డు వెంబడి వేలాది మొక్కలను కర్రల సాయంతో అధికారులు నాటించారు. నాటిన మొక్కలకు అధికారులు ఎరువులు వేసి, ఎప్పడికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. కానీ అధికారుల నిర్లక్ష్యంతో కొన్ని మొక్కలను పశువులు మేతమేయగా, మరికొన్ని మొక్కలు పర్యవేక్షణలేక ఎండిపోయాయి. దీంతో ప్రస్తుతం పలుచోట్ల మొక్కలు మాయమై, మొక్కలకు ఆసరగా కట్టిన కర్రలే దర్శనమిస్తున్నాయి.

సంరక్షిస్తే పచ్చదనం..

కంఠేశ్వర్ బైపాస్ నుంచి దాదాపు మూడు కిలోమీటర్ల మేర దాదాపు వేలాది మొక్కలను నాటారు. వాటికి రోజువారిగా నీరందిస్తే వచ్చే వర్షాకాలంలో ఏపుగా పెరుగుతాయని వాహనదారులు, ప్రజలు పేర్కొంటున్నారు. అలాగే ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలి. ప్రతి మొక్కకు ట్రీగార్డ్ ఏర్పాటు చేయాలి. సిబ్బందిని కేటాయించి నిత్యం మొక్కలను పర్యవేక్షిస్తు ఉండాలి. ఎండాకాలం దృష్ట్యా మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. దీంతో మొక్కలు పెరిగితే ప్రయోజనమని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పచ్చదనంపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



గత బీఆర్ఎస్ ప్రభుత్వం పచ్చదనం కోసం హరితహారం కార్యక్రమం చేపట్టింది. కానీ క్షేత్రస్థాయిలో అధికారులు మొక్కలు నాటించి, పట్టించుకోవడం లేదు. దీంతో వాటికి నీరందక ఎండిపోతున్నాయి. అధికారులు స్పందించి, మొక్కలను సంరక్షించాలి. –రాజేంద్ర ప్రసాద్, ఖానాపూర్

అధికారులు పట్టించుకోవాలి..



కంఠేశ్వర్ బైపాస్‌కు ఇరువైపులా నాటిన మొక్కలు సంవత్సరం కింద ఎలా ఉన్నాయో ఇప్పటికీ అలానే ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మొక్కలు ఎండిపోతున్నాయి. అధికారులు స్పందించి నిత్యం మొక్కలకు నీటిని అందించాలి. –బిల్ల లింబాద్రి, నగరవాసి

నవ భారతానికి స్ఫూర్తి ప్రదాత శివాజీ





శివాజీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు.. కాంగ్రెస్ నాయకులు

సుభాష్‌నగర్: హిందూ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు, నవ భారతానికి స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా బుధవారం నగరంలోని హమాల్‌వాడీ, శివాజీ చౌక్‌లో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశాన్ని పట్టిపీడించిన మొఘలులు, ఔరంగజేబు వంటి వారిని శివాజీ గెరిల్లా సైన్యాలను తయారుచేసి వారి గుండెల్లో సింహస్వప్నంలా నిద్రపోయారని గుర్తుచేశారు. యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకుని దేశాన్ని, హిందూ ధర్మాన్ని రక్షించడంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి: నగరంలోని గంజ్‌లోని శివాజీ విగ్రహానికి బుధవారం ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు కేశవేణు, తాహెర్ బీన్ హందన్, నరాల రత్నాకర్, ఢిల్లీ పవర్, భక్తవత్సలం, విక్కీ యాదవ్, ఆకుల లలిత, సుజాత పాల్గొన్నారు.

ఆదివాసీల సమావేశానికి తరలిరావాలి



ఖలీల్‌వాడి: నగరంలోని బృందావన్ గార్డెన్‌లో ఈనెల 7న నిర్వహించనున్న ఆదివాసీ గిరిజన బంజారా సమావేశానికి గిరిజన ఆదివాసీ ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని జిల్లా ఆదివాసీ గిరిజన చైర్మన్ కేతవత్ యాదగిరి అన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డికి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర బంజారా సేవాసంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు, రాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ తారచంద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. నాయకులు సుభాష్ జాదవ్, ప్రకాష్ నాయక్, రాజు, బాల్‌రాజు నాయక్, మంగ్యా నాయక్, సురేష్ నాయక్, రవీందర్, వినోద్, దాదురావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం





నల్లవెల్లిలో మాట్లాడుతున్న మోహన్.. హుస్సేన్‌నగర్‌లో ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఇందల్వాయి: నల్లవెల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఈవో శ్రీహరి, సీఈవో తేజాగౌడ్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాజన సమావేశంలో ప్రగతి నివేదికను సీఈవో తేజాగౌడ్ వివరించారు. ఈసందర్భంగా ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్ మాట్లాడుతూ.. కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు మరింత కాలం సేవ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. డైరెక్టర్లు జానకవ్వ, మురళి, మరోహర్, క్యాషియర్ రాజన్న, శ్రావణ్ సిబ్బంది పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్, చీమన్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. నాయకులు మల్లేష్ యాదవ్, గంగారెడ్డి, జాఫర్, సంతోష్, సంజీవ్‌రెడ్డి, చందర్‌నాయక్, రాజారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంతోష్ నాయక్, జలందర్ పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: మండలంలోని ముత్తకుంట సహకార సంఘ పరిధిలో ధర్మారం (ఎం) గాంధీనగర్, ముత్తకుంట, మల్కాపూర్ (ఎం) గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సంఘం సీఈవో నంబూద్రి ప్రారంభించారు. క్లస్టర్ అగ్రికల్చర్ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ కాంపిటీషన్ సెల్ (పోటీ పరీక్షల విభాగం) ఆధ్వర్యంలో ప్రారంభించిన గ్రూప్–1 ప్రిలిమ్స్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి పేర్కొన్నారు. కాంపిటీషన్ సెల్ డైరెక్టర్ కేవీ రమణాచారి ఆధ్వర్యంలో సెంటర్‌ను ప్రారంభించగా, రిజిస్ట్రార్ యాదగిరి హాజరై, మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో గ్రూప్– 1 ప్రిలిమ్స్ అర్హత పొందితే మెయిన్స్‌కు కూడా అనుభవం గల అధ్యాపకులచే తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. శిక్షకుడు డేవిడ్ రాజు విద్యార్థులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ఆరతి, డైరెక్టర్ రమణాచారి ఉన్నారు.

సంక్షిప్తం

అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం

సుభాష్‌నగర్: నగరంలోని పీఎంఎల్ఎస్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న లలిత రైస్ హౌస్ ప్రాంగణంలో బుధవారం ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్శి రమేష్ గుప్తా, ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, భాస్కర్ గుప్తా, హరీష్‌రెడ్డి, ఆనంద్, గిరిబాబు, పుట్ట వీరేందర్, సాయిరాం, శీల శ్రీనివాస్, కోడూరు నాగరాజు పాల్గొన్నారు.


పాఠశాలకు ప్లేట్ల వితరణ

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భోజనం ప్లేట్లను ఉపాధ్యాయురాలు కేతావత్ సునీత కుమారి తన తండ్రి జ్ఞాపకార్థం వితరణ చేశారు. హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులు భూమాగౌడ్, శ్రీనివాస్, ప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోస్టుకార్డు కథకు ప్రథమ బహుమతి

నిజామాబాద్ సిటీ: జీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కథల పోటీల్లో నిజామాబాద్‌కు చెందిన కవి దారం గంగాధర్ రాసిన పోస్టుకార్డు కథకు ప్రథమ బహుమతి లభించింది. ఈసందర్భంగా గంగాధర్‌కు మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో మాజీ ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి సన్మానించి, బహుమతి అందజేశారు.

విద్యార్థికి అభినందన



నిజామాబాద్‌అర్బన్: వినాయక్‌నగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి మర్రి హర్ష ఇటీవల జేఈఈ మెయిన్స్ సెషన్ –1 ఫలితాలలో 99.62 శాతంతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈసందర్భంగా బుధవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ విద్యార్థిని సన్మానించారు. ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి, కోర్ డీన్ ప్రసాద్, ఏవో శేఖర్ జీఎం కాట్రగడ్డ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఏఐఎస్ఏ విద్యార్థి సంఘంలో చేరిక

నిజామాబాద్‌అర్బన్: ఏబీపీఎస్ విద్యార్థి సంఘం నుంచి కిరణ్ జ్వాలాలు బుధవారం ఏఐఎస్ఏ విద్యార్థి సంఘంలో చేరారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో రాష్ట్ర నాయకుడు రమేష్ రాజా వారిని సంఘంలోకి ఆహ్వానించారు. ధనుంజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు

పేట భాస్కర్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్‌ను నిజామాబాద్ అంబేడ్కర్ సంఘాల, ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుంచి ఆయన డాక్టరేట్ అందుకోవడంతో జిల్లా ప్రతినిధులు సన్మానించారు. సక్కి విజయ్ కుమార్, గైని గంగారాం, రేణికుంట నాంపెల్లి, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన తెయూ ఎన్ఎస్‌యూఐ నేతలు

తెయూ(డిచ్‌పల్లి): సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఉన్నారు.

గిరిరాజ్ కళాశాలలో స్వచ్ఛత కార్యక్రమం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో బుధవారం స్వచ్ఛత కార్యక్రమం, ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిసరాలను శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.వైస్ ప్రిన్సిపల్ అబ్దుల్‌రఫీక్, వేణుప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సునీత, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

సుభాష్‌నగర్: ఆర్మూర్‌లో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజాంసాగర్ కెనాల్ 82/2కు గండి పడటంతో 15 కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని, బాధితులకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయకార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఆయన జిల్లాకేంద్రంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవరాం, సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్, అనిల్‌కుమార్, నజీర్, బాధితులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

నగరంలోని పూలాంగ్ వద్ద రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. కంచెలు పూర్తిగా వంగిపోయి కరెంటు స్తంభానికి తగిలేలా ఉన్నాయి. ప్రధాన రోడ్డు కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి





కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కురుమ సంఘ నేతలు.. బీజేపీ నాయకులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని హనుమాన్ జంక్షన్‌లో బుధవారం కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు దండు శ్రీకాంత్ మాట్లాడుతూ..తెలంగాణ విముక్తి పోరాటంలో రజాకార్లకు ఎదురొడ్డి తుపాకీ తూటాలకు సమిధగా మారిన మహనీయుడు దొడ్డి కొమరయ్య అన్నారు. సమితి సభ్యులు సాయి ప్రవీణ్, నరేశ్, సంతోష్, రాజ్ కుమార్, సురేష్, నవీన్, సురేష్, వరుణ్, విఠల్ పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య వంటి యోధుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. నాయకులు, కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, గోపిడి స్రవంతిరెడ్డి, ఇల్లెందుల మమతా ప్రభాకర్, మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, సుమిత్ర కిషోర్, లత కృష్ణ, మీసేవ శ్రీనివాస్, పుట్ట వీరేందర్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



బీజేపీలో చేరిన కార్పొరేటర్, యువకులు

సుభాష్‌నగర్: దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఘర్ వాపసీ కార్యక్రమంలో భాగంగా 9వ డివిజన్ కార్పొరేటర్ సాయివర్ధన్, పలు కుల సంఘాల నాయకులు, యువకులు బీజేపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని, ముఖ్యంగా ఇందూరులో మరోసారి కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, స్రవంతిరెడ్డి, మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, పుట్ట వీరేందర్, నాగరాజు, నిచ్చెంగ్ కృష్ణ, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	70,200	వెండి (కిలో)	81,000
22 క్యారెట్స్	64,750	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

సీహోఈ కళాశాలకు విద్యార్థిని ఎంపిక

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని నీరటి వైశాలి హైదరాబాద్‌లోని గౌలిదొడ్డి సీహోఈ (ప్రతిభ) కళాశాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోదావరి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని వైశాలిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	టిల్లు స్క్వేర్ (తెలుగు) – 10.45, 1.40, 4.35, 7.30, 10.25
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (తెలుగు) – 10.45, 1.50, 4.25, 10.25, ఓం భీమ్ బుష్ (తెలుగు) – 7.30
స్క్రీన్-3	ది గోట్ లైఫ్ (తెలుగు) – 1.15, 7.25, 10.40, కలియుగం పట్టణంలో (తెలుగు) – 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	టిల్లు స్క్వేర్ (తెలుగు) – 10.10, 1.10, 7.50, 10.50, ఓం భీమ్ బుష్ (తెలుగు) – 4.20
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ–తెలుగు) – 12.00, 2.40, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ–ఇంగ్లీష్) – 5.20, 8.00, 10.40
స్క్రీన్-3	ది గోట్ లైఫ్ (తెలుగు) – 12.05, 7.00, రజాకార్ (తెలుగు) – 3.45, ఓం భీమ్ బుష్ (తెలుగు) – 10.40
స్క్రీన్-4	క్రూ (తెలుగు) – 10.45, 1.35, 7.40, 10.30, ప్రేమలు (తెలుగు) – 4.25
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (తెలుగు)
లలితామహల్	ఓం భీమ్ బుష్ (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)